అత్తగారూ ఆవకాయా

సాధారణంగా మద్రాసులో వుంటే తెలుగు జనాభాకు ఆవకాయ తినే ప్రాప్తం కలగడం అదృష్టంలో ఒక భాగం అని చెప్పాల్సిందే. విజయవాడదగ్గర్నుండి విశాఖపట్నం వరకూ వుండేవూళ్లల్లో బంధువులో, తెలిసిన వాండ్లో వుండి ఆవకాయ జాడీలు మద్రాసుకు రవాణా చేసేతప్ప బంధువులూ, తెలిసిన వాళ్ళూ, కనీసం ఆవకాయ సప్లయిచేసేరకం బంధువులు, యిద్దరూ లేని తెలుగువాళ్ళు మద్రాసులో కొనే మామిడికాయలు తినాల్సిందేకాని ఆవకాయ తినేఅవకాశం లేదు.

ఆవకాయపెట్టడం తెలిసిన భామ్మగార్లు వుంటే కుటుంబాలకు బాధేలేదు. నూజివీడు రసాల కాయలూ, పామర్లకోట పప్పునూనె తెప్పించలేకపోయినా మద్రాసు మామిడి కాయలతోనైనా ఘుమఘుమలాడేఆవకాయ పెట్టగలరు. ఎటొచ్చీ తింటం తెలిసి ఆవకాయ పెట్టడం తెలియని మాలోటివాండ్లకే అవస్థ. పోయినసంవత్సరంవరకూ తెలిసినవాండ్లు బెజవాడప్రాంతాలనుండి ప్రతిఏటా ఆవకాయ పంపుతూండేవాళ్లు రెండు మూడు

రచయిత్రి

పెద్ద జాడీల్లో. యీ సంవత్సరం వారింట్లో పెండ్లిండ్లు రెండు మూడు జరగడంవల్ల మాకు ఆవకాయ పంపే వ్యవధి వారికి లేకుండా పోయింది. ఇన్నాళ్లూ ఆవకాయనుగురించి ఆలోచించని నాకు "ఇంట్లో ఆవకాయ లేదు; యీసంవత్సరం రాదు" అని తెలియగానే గుండె గతుక్కుమంది.

'ఆరోజులు రావు'

కొన్ని వస్తువులు వున్నప్పటికంటే లేనప్పుడు ఎక్కువ అగ్రస్థానం వహిస్తాయి మనుషుల మనస్సుల్లో — అలాగే ఆవకాయ ప్రతి ఏటా వస్తున్నప్పుడు మా వంటచేసే అయ్యరు అన్నం వడ్డించినవెంటనే "ఆవహా, ఊరుహా వేణుమా" అంటే "వేండా శ్వా ఎప్పుడూ ఆవకాయేనా దరిద్రం" అన్న రోజులుకూడా వున్నాయి. మేము ఆవకాయ వున్నప్పుడు మావంట అయ్యరు పచ్చళ్లు చేయడానికి బద్ధకించేవాడు. యీసంవత్సరం ఆవకాయ లేకపోయేసరికి మావంట అయ్యరు చేసేవంటలోని లోపాలన్నీ ఒక్కొక్కటే బయటబడ్డం మొదలెట్టాయి. ఈ సంవత్సరం వంటఅయ్యరు ఏంచేస్తే అది తిని, నోరు మూసుకుని, వూరుకోవాలి గాబోలునని అనుకున్నప్పుడంతా ఆవకాయకోసం నోరూరడం మొదలెట్టింది. ఆవకాయకోసం మాయింటికి మావారి మిత్రులు కొందరు కుటుంబాలతో సహా భోజనానికి వచ్చేవారు. అప్పుడప్పుడు, "ఆహా ఎన్నాళ్ళకు తినగలుగుతున్నామండీ మనదేశపు ఆవకాయ" అని వాళ్ళంతా లొట్టలు వేస్తూ తింటుంటే, మేము చాలా



...ర్లక్ష్యంగా "ఆ ఆవకాయ కేం భాగ్యం ...ండీ, మాకు ప్రతిఏటా వస్తుంటుంది ఆవ ...కాయ" అనేవాళ్ళం గర్వంగా.

ఆవచ్చినవాళ్లు అందరూ సగంజాడీ తినేసి, ...గంజాడీ యింటికి పట్టుకుపోయేవాళ్లు తలా ...కాస్త.

రోజులు మారాయి!

"అయినా అంత ఆవకాయ పట్టికెళ్ళి ...యారే! ఈ సంవత్సరం మన యింటికి ...ల్తుందో లేదో"అని నేనుఅనుకుంటూంటే ...చ్చ చాలకపోతేపోనిస్తూ. ఎంతనితింటాం ...కాయ. నాకు వద్దనేవద్దు. నీకొక్కడి వా ...టే మిగిలిన ఆవకాయ దాచిపెట్టి ...టూండు" అన్నారు మావారు ఎగతా ...ళి. అలాంటి మావారు యీ సంవత్సరం ...కాయ యింట్లో లేదని తెలిసిన తర్వాత తనేమన్నదీ కూడా మర్చిపోయి "అయ్యరు గాడుచేసే యీ పచ్చళ్లు తింటం చాలా కష్టం. ఆవకాయ వుంటే బావుంటేది — అంటం మొదలెట్టారు. మాఅత్తగారు మడిలో వుంచిన నిమ్మకాయవూరగాయతప్ప యింట్లో వేరే ఏవూరగాయ లేదు. మా అత్తగార్కి కారంలేని నిమ్మకాయ వూరగాయ తింటుంది. మాకు సయించదు. అందుకే ఆమె మడిలో ఒకమూల దాచిన బూజుపట్టిన నిమ్మకాయజాడీని ఎవరూ ముట్టుకోకపోవడానికి కారణం.

మావారు ఒకరోజు మధ్యాన్నం భోంచేస్తూంటగా, 'కొడుకు ఆవకాయ లేదని కలవరిస్తున్నాడే' అని ఎంతో ప్రేమగా మడినిమ్మకాయ వూరగాయ తెచ్చి కొడుకు కంచంలో వడ్డించారు మా అత్తగారు...కొడుకు ఆ నిమ్మకాయ వూరగాయను ముట్టుకోకపోగా కంచంలోంచి తీసి కిందపడేశాడు. మా అత్తగారు చూడలేదు గానీ చూస్తే చాలా నొచ్చుకునేది పాపం...తర్వాత నన్నడిగింది. "అబ్బాయి వూరగాయి ఎల్లావుందన్నాడూ?" అని.

"చాలా బావుందన్నారు...కానీ ఆవకాయ వూరగాయంటేనే ఆయన కెక్కువ యిష్టం. ఈ సంవత్సరం ఆవకాయ రాలేదే ఏంచేయడం! ఎవర్ని అడగడం! అన్న దిగులు పట్టుకుంది" అన్నాను.

"బ్రహ్మవిద్యటే?"

"ఆ—నీదంతా చోద్యమే మరీనూ— ఎవర్నో ఎందుకడగడం? ఆవకాయ పెటడం ఏం బ్రహ్మవిద్య గనకనా తెలీకదుంటా?... అయినా అంత కారం, అంత నూనె వేసిన అవుత్తరాదివాళ్లే ఆవకాయ మీరంతా లొటలొవేస్తూ తింటూంటే నా కళ్ళవెంట నీళ్ళు కార్తాయి...అయినా మనకెందుకులే అని వూరుకున్నాను....అసలు అంత కారంగా వుంటే ఆవకాయ తింటే మీ ఒళ్లు ఏంగతిగానూంట?

"నే పెట్టిస్తానుండు ఆవకాయ" అన్నారు మా అత్తగారు దర్జాగా చూస్తుంటూ

నా ప్రాణం లేచివచ్చినట్లయింది. "అంత కంటేనా. మీరు గనక ఆవకాయ పెడితే యింక మనకు ఆవకాయ లేదన్న లోటు వుండదు యీ సంవత్సరం" అన్నాను సంతోషంగా...

"ఆ నీదంతా చాదసమే మరీనూ. ఏ సంవత్సరమైనా మనింట్లో నే పెట్టుకోవచ్చు ఆవకాయ...ఏం బ్రహ్మవిద్యంటాను— నిమ్మకాయంతో, ఆవకాయ అంతా... అన్నారు తేలిగ్గా మా అత్తగారు.

"అంతే అంతే"అన్నాను అదిఏమన్నదో అర్థంగాని నేను...కాని నాకో సందేహం కలిగింది. మా అత్తగారు పుట్టినిల్లు చెంగల్పట్, మెట్టినిల్లు సంద్యాల. ఆవకాయకూ మా అత్తగారికీ ఎల్లాంటి సంబంధం వుంటుందా అని చాలాసేపు ఆలోచించాను. ఆకుకూరామనుకున్నాను మళ్ళీ ఆక్షేపిస్తోంది అనుకుంటుందని వూరుకున్నాను.

"అయితే ఏమేం కావాల్సుంటాయి వస్తువులు ఆవకాయ వేయడానికి" అని అడిగాను తెల్లకాగితం పెన్సిలు చేతపుచ్చుకుని ఆవిడగారి గుమాస్తాలాగా...వెంటనే మా అత్తగారు కాలుమీద కాలు, మూతిమీద వేలు వేసుకుని ఒక్క క్షణం ఆలోచించారు.

"మామిడికాయలు కావాలిగా" అన్నాను మా అత్తగారి ఆలోచనకు అంతరాయం కలిగిస్తూ...

"అవేం ఎందుకే?" అన్నారు అలక్ష్యంగా

అత్తగారూ - ఆవకాయా

దప్పరిస్తూ... నేను తెల్లబోయి ఆమెకేసి చూశాను...

"పదిహేనెకరాల మామిడితోటలో మనం వుంటూ, లక్షణంగా కాసే మామిడి చెట్లు పెట్టుకుని, యింకా కాయలెందుకే మనకూ" అన్నారు చిరునవ్వు లొలకబోస్తూ.

"అయితే మన తోటలోని పండ్లకాయలే వేస్తానంటారా ఆవకాయ?" అన్నాను.

ఓ భేషుగా చెయ్యొచ్చు. ఆవకాయకు కావలసింది మామిడికాయేగా! ఏకాయయితే నేం!...మన తోటలో దక్షిణంవైపు చెట్లన్నీ భేషైన కాయలు కాస్తాయి—పడమటివైపు చెట్టు! ఎంత కండగల కాయ అనుకున్నావు—పోయిన సంవత్సరం తోటంతా విరగ కాశాయి కాయలు—మరి నాలుగు వందలు ఎక్కువ చెప్పి కౌలుకివ్వవే అంటే విన్నావు కాదు—వాడికెంత లాభం వచ్చిందో తెలుసా! మన తోటవాడు చెప్పాడు—యీ సంవత్సరమూ అంతే. వాడికింకా లాభంవస్తుంది...అట్లా కాసింది తోటంతా...

ఐదువేలు చాలు

"పోనిలెండి ఏటా కౌలుకు తీసుకునే వాడు నాలుగు డబ్బులు సంపాదించుకోనివ్వండి—పై సంవత్సరం అడగవచ్చు ఎక్కువడబ్బు..." అన్నాను.

"హా...యిస్తాడు—మళ్లీ ఏ నష్టమో వచ్చిందంటాడు. అందుకే యిప్పుడు ఆవకాయ పెట్టబోతున్నానుగా. అయిదు వేల కాయలూ అడిగి పుచ్చుకుంటే సరి—అన్నారు మా అత్తగారు దిట్టంగా బాసీపెట్లు వేసి కూర్చుంటూ...

"అయితే అయిదు వేలకాయలూ ఆవకాయ పెడతానంటారా?" అన్నాను ఆశ్చర్యంగా.

"కాకపోతే! మీ చెల్లెళ్ల యిండ్లకూ, యింకా తెలిసినవాండ్ల యిండ్లకూ పంపాల్సి వుంటుందిగా! కొద్దిగా పెడితే ఏం చాలుతుంది మనింటికి. వాడినిమటుకు అయిదు వేల కాయలూ అడగాల్సిందే డబ్బా తక్కువిచ్చి, కాయలూ యివ్వకపోతే ఎట్లా? అన్నారు కౌలువాడిమీద కత్తికట్టిన మా అత్తగారు."

"అయిదు వేల కాయలు వాడిక్వడేమో మామూలుగా వాడివ్వాల్సిన కాయలు వెయ్యి. నేను అయిదువందల కాయలు చాలన్నాను...ఎటుతిరిగీ మనకు ఎవరోకరు తెలిసినవాండ్లు రసాలూ, బంగనిపల్లి పండ్లు పంపుతుంటారు గదా. యింకా మనతోటలోని పండ్లన్నీ ఎవరు తింటారనే వుద్దేశ్యంతో తగ్గించి యిమ్మన్నాను, మళ్ళీ యిప్పుడు అన్ని కాయలు కావాలంటే ఏంబావుంటుంది అన్నాను.

దశరథుడి కథ

"ఆ! నీదంతా చోద్యమే! నీవడక్కపోతే నేనడుగుతానుండు—అన్నట్లు వాడి పేరేమిటే, జటాయువా. జానకిరామా"!—

నాకు పక్కున నవ్వొచ్చింది. ముసలివాళ్ళందరికీ జటాయువంటే ఎందుకో అంత అభిమానం అని—"వాడిపేరు జటాయువూ కాదు, జానకిరామూ కాదు దశరథుడు" అన్నాను నవ్వాపుకుంటూ...

"ఆ—ఏ అతిరథుడో—ఎవడికి జ్ఞాపకం—వెంటనే వాడికి కబురుపంపి పిలిపించు—వాడిచేత అయిదువేల కాయలూ కక్కిస్తాను...పదిహేనెకరాల మామిడితోట కౌలుకు తీసుకుని తక్కువ డబ్బిచ్చి దగా చేసేది కాకుండా మామూలుగా మనకిచ్చే మామిడికాయలు కూడా తక్కువిస్తే ఎట్లాగూంట! అన్నారు మా అత్తగారు పాయింటు దొరికిన ప్లీడర్ గారికి మల్లే...

ధర్మసందేహం

"ఒక్క మామిడికాయల్లోనే ఆవకాయ కాదుగా! నూనె కావద్దూ? అన్నాను.

ఎందుకూ! అన్నారు.

"ఎందుకేమిటి 'ఆవకాయలో నూనె వెయ్యరూ!...అన్నాను. ఆశ్చర్యపోతూ...

"వేస్తారు సరేనే—నూనెకొంటం ఎందుకూంట!

"మనతా(ముంచేలో పండిన నువ్వులు ఎనిమిది బస్తాలూ ఏమయ్యేట్టూ? మనయింటికి సంవత్సరానికి ఆరుబస్తాల నువ్వులనూనె చాలు పైరెండు బస్తాల నూనే వంటవాడు పొయిలోనే పోస్తున్నాడు—.

"ఆ నూనె మీరు ఆవకాయలో పోస్తానంటారు. అయితే రెండు బస్తాల నువ్వుల నూనె అయిదు వేల కాయలకు కావాలంటారు—అన్నాను వ్రాసుకోబోతూ.

"అక్కె ఎందుకే! వెయ్యికి సేరునూనె, అయిదు వేలకూ అయిదు సేర్లనూనె ఎక్కువ అన్నారు మా అత్తగారు—.

"పప్పునూనెగదూ! అన్నాను.

"ఏం పప్పూ! కందిపప్పూ! ఎందుకే నీదంతా చాదస్తం. యింట్లోవుంటే నూనె చాలు మొన్న ఆడించిన ఆరుసేర్లనూనె అలాగే వుందిగా—అసలు నూనె ఎక్కువేస్తే మాకు సయించదు—"అన్నారు మా అత్తగారు—

ఆవకాయ ఆడ్రసు తెలియని నేను మా అత్తగారు చెప్పినవన్నీ భక్తితో లిస్టు వ్రాసుకోడం మొదలెట్టాను. మధ్య మధ్య తెలిసీ తెలియని సందేహాలను ఒకవైపు నెకుతూ.

ఆవకాయ విషయంలో పూర్తిగా మా అత్తగారి మీద ఆధారపడదల్చుకున్నాను—

"మరి కారం?" అన్నాను.

"అదీ అంతే! మన చేలో పండిన మిరప కాయలు అయిదు బస్తాలూ స్టోరు రూములో మూలుగుతున్నాయి—ఒక్క బస్తా మాత్రం వాడుక్కి బయటవుంచాను—

"అయితే మిగతా నాలుగు బస్తాల మిరప కాయల కారం అయిదు వేల కాయలకు వేస్తానంటారా—? అన్నాను ఆశ్చర్యంగా.

"ఇంకానయం—అయ్యో పిచ్చిపిల్లా— అంటూ మా అత్తగారు తన ఏనుగు దంతాల వంటి రెండు కోరలబోసి నోటితోనూ విరగ బడినవ్వారు.

"మరి ఎంత కారం కావాలంటారు కొట్టించాలిగా కారం? అన్నాను—

"ఎందుకే—నీదంతా సింగినాదం మరీనూ. కారం కొట్టించడం మా తాతలనాడే లేదు. యిప్పుడెందుకే మిషనుకు వేయిస్తే సరి. ఒక్క వీశ కాయలు చాలు-మాకసలు కారం సయించదన్నానుగా—"

"మరి వీశ కాయల కారం అయిదు వేల మామిడి కాయలకు చాలా!" అన్నాను వుండబట లేక—

'నిమ్మకాయెంతో ఆవకాయంతే'

"ఆ చాలకే వచ్చిందే. ఉత్తిరాదివాళ్లలాగా అంత కారం నే వేయనమ్మా—అంతగా చాలకపోతే తర్వాత కాస్త వేసుకోవచ్చులే. మొన్న నేను నిమ్మకాయకు అసలు కారమే వేయలేదు. మామూలుగా అయినా నాలిక చుర్రుమంటూనే వుంది." అన్నారు మా అత్తగారు.

మధ్యాహ్నం మా వారు పారేసిన నిమ్మకాయ అదేగదా అనుకుని మనసులోనే నవ్వుకొన్నాను.

"అయితే కారం చాలకపోతే తర్వాత వేసుకోవచ్చంటారు" అన్నాను కారం చాలదనే సందేహం వదలక.

"ఓ భేషుగ్గా వేసుకోవచ్చు—నిమ్మకాయకు వేయడంలా ఉప్పూ కారం కావాలంటే అంతే! నిమ్మకాయంతో ఆవకాయంత—అన్నారు మళ్ళీ—.

"అయితే మరి ఆవపిండో! అన్నాను. అన్నీ నేనే అందిస్తూ వస్తున్నాను—

"ఆ—ఆ—ఆవాలు మాత్రం కొద్దిగా కొనాలి మిగతా అన్నీ మన యింట్లోనే వున్నాయి. ఉప్పూ పసుపూ మెంతిగింజలీ— ఆవపిండి మన కెంతసయిస్తే అంత వేసుకోవచ్చు. అయిదు వేల కాయలకూ ఒక సేరు ఆవపిండి చాలని నా అభిప్రాయం. ఎక్కువయితే వేడిమి చేసుంది—.

నన్నడిగితే వుప్పెంతో కారం అంత, కారం ఎంతో ఆవపిండి అంత, అవన్నీ ఎంతో నూనె అంత — నిమ్మకాయంతో ఆవకాయంత — అని ముగించారు అత్తగారు. ఆవిడ చెప్పినవన్నీ శ్రద్ధగా వ్రాసుకున్నాను కాగితం మీద—

"అన్నట్లు అకోలు వాడిపేరేమిటో మర్చిపోయాను... వాణ్ణి పిలిపించు తక్షణం — వాడితో మాట్లాడో, పోట్లాడో అయిదు వేల కాయలూ తీసుకున్నదాకా నిద్రపటదు నాకు... అంటూ లేచి గోల్కొండ వ్యాపారి గోచీ సరిచేసుకుంటూ వంటింటి వేపు వెళ్ళారు మా అత్తగారు.

నేను అత్తగారి ఆజ్ఞానుసారం మామిడి తోట కౌలుకు తీసుకున్న దశరథుడికి కబురు పెట్టాను.

దశరథుడు చేతులు కట్టుకుని వినయంగా వచ్చి మా అత్తగారి ముందు నిలబడ్డాడు — నేనంటే మరీ ఏడ్చిపోతాడని పులిముందు మేకపిల్లను వదిలి పెట్టినట్లు మా అత్తగారి ముందు దశరథుణ్ణి వదిలి నేను వంటింటి ముందున్న వసారాబస్తాల మీద వెళ్ళి కూర్చున్నాను.

మా అత్తగారు హైకోరులో వాదించే లాయరుకుమల్లే దశరథుడితో వాదించారు. వాడి కాలికి వేసి, మెడకు వేసి, చివరకు అయిదు వేల కాయలూ యివ్వకపోతే మామిడితోట విడిచిపెట్టి పొమ్మన్నారామె - యిచ్చిన అడ్వాన్సు డబ్బు కావాలంటే తిరిగి యిచ్చేస్తానని కూడా దబాయించింది. దాంతో నిజంగానే దశరథుడు భయపడిపోయాడు...

"అయితే అమ్మగారూ అయిదు వేలపండ్లయితే నే నిస్తాను అప్పుడప్పుడు-కాయలేం చేసుకుంటారు తల్లీ అన్నాడు భయపడుతూన్న దశరథుడు...

"ఆవకాయ వేస్తావా - ఆవకాయా... అయినా ఏం చేస్తామో నీతో చెపితే నేయిస్తావా కాయలు? అని గద్దించి అడిగారు మా అత్తగారు...

అది కాదండి అమ్మగారూ అయిదు వేలూ పండ్లు వేస్తాగాని కాయలుగా కావాలా అని అడిగానండీ - యిప్పటికే బాగా ముదిరి పండుబారిపోయాయి కాయలన్నీ అన్నాడు దశరథుడు.

ఆ మాటవిన్న నాగుండె గతుక్కుమంది. మా అత్తగారు పండావకాయ పెడతారేమోనని భయపడ్డాను...

"ఆ ముదిర పండుబారిన కాయలు పిల్లలు తింటారు. కానీ నువ్వుమాత్రం అయిదు వేల కాయలకూ ఒక్కటి తక్కువిచ్చినా తీసుకోను జాగ్రత" అని మా అత్తగారు దశరథుని పంపించేశారు...

మామూలుకంటే జోర్‌గా నడుస్తూ వచ్చారు మా అత్తగారు వంటింట్లోకి...

"ఏమన్నాడు అన్నాను. ఏమీ విననట్లు..

"ఏమంటాడు! ఠక్కున పేనల్లే దక్కుతూ యిస్తాడు అయిదు వేల కాయలూనూ - లేకపోతే తోటవిడిచి పొమ్మన్నాను. వచ్చే ఏడు డబ్బుకూడా యిలాగే దబాయించి తీసుకోవాలి గాని వాడెంతంటే అంతకు నిక్షేపం లాంటి మామిడితోట వదుల్తారంటే? అన్నారు సింహలగ్నంలో పుట్టిన నా అత్తగారు— నేను గుడ్లప్పగించి ఆమెకేసి చూస్తూ వుండిపోయాను

యజ్ఞారంభం

మర్నాడు తెల్లారుజామున మా అత్తగారు హడావిడిగా యింటిల్లిపాదిని నిద్ర లేపారు. వంట చేసే అయ్యారు పక్కింటినుండి రెండు కత్తులూ, ఎదురింటనుండి రెండు కత్తిపీటలు, ఇంట్లో మూల పారేసిన మొద్దు కత్తులూ, తుప్పుపట్టిన కత్తిపీటలూ తీసుకుని రణరంగానికి బయలుదేరినట్లు పనివాళ్ళు, నేనూ, మా అత్తగారూ, వంటింటి ముందు వసారాలో చేరాం.

అయిదు వేల కాయలూ పెరటివేపు వరండాలో రాశి పోసివున్నాయి. మా అత్తగారు ఆ రాశి చూస్తూనే "చాలా కాయలొచ్చా,

(41- వ పేజీ చూడండి)



అత్తగారూ, ఆవకాయా

(31-వ పేజీ తరువాయి)

యే! మనం ఐదువేలేగా అడిగింది—విధవ భయపడి పది వేల కాయలు కక్కినట్లున్నాడే!" అన్నారు.

"వాడు ప్రస్తుతం కక్కింది అయిదు వేల కాయలే" అన్నాను నవ్వు ఆపుకుంటూ. మా అత్తిగారి ముఖం వెలవెల బోయింది.

మొదటి రోజు రెండువందల కాయలూ, రెండవ రోజు మూడువందల కాయలూ తెగేసేసరికి రెండు కత్తులు పిళ్ళు విరిగాయి. ఒక కత్తి పూర్తిగా రెండు ముక్కలయింది. రెండు కత్తిపీటలు వంగిపోయాయి. మిగతా నాలుగు వేలా అయిదువందల కాయలూ పండ్లయిపోయాయి మూడోనాటికి...మా అత్తిగారి ముఖం నల్లబడిపోయింది.

"పోనీ ముందీ అయిదువందల కాయలకూ పిండీ నూనె వెయ్యండి" అన్నాను—అప్పటికీ ఆవకాయకు నీళ్ళు వదిలేసిన నేను ఉన్నూరుమంటూ.

ఆ...అంతే చేయాలి...విధవ పండబారిన కాయలిచ్చి దగా చేశాడు..." అన్నారు తప్పుకోడానికి ప్రయత్నించే మా అత్తిగారు.

"వాడేం దగా చేయలేదు...వాడుముందే చెప్పాడు పండబారాయి కాయలన్నీ అని" అన్నాను లోపల్నుంచి వచ్చే కోపాన్నంత మింగుతూ.

"ఆ...అదేలే...అయితే ముందీ ముక్కలకు కారం ఉప్పూ, పిండీ పటిస్తానూ... ఏం! అన్నారు మాట మారుస్తూ మా అత్తగారు.

మాయిష్టం—అలాగే కానివ్వండన్నాను నేను నీరసంగా.

నోము

అయిదువందల కాయల ముక్కలే ఒక పెద్ద గంగాళంనిండా వున్నాయి. ఇంట్లో వున్న చిన్న జాడీలు నాలుగూ తెచ్చి మా అత్తిగారి ముందు పెట్టాను.

పిండీ నూనె కలపకుండానే ముక్కలన్నీ నాలుగు జాడీలకూ పటించడం మొదలెట్టారు. యింకో సగం ముక్కలు మిగిలిపోయాయి. నాలుగు జాడీలూ నిండిపోయాయి. మా అత్తిగారు గుడ్లు తేలేశారు. నేను వెంటనే మరో నాలుగు జాడీలు టౌన్‌నుండి తెప్పించి అవిడ ముందుంచాను. మిగతా ముక్కలన్నీ కొత్తగ వచ్చిన నాలుగు జాడీలకూ సరిపోయాయి. అయిదువందల కాయలకే ఎనిమిది జాడీలైతే అయిదు వేల కాయలకు యెన్ని జాడీలు కావాల్సి వచ్చేదో తల్చుకుని వాడలెత్తిపోయాను.

ఉద్యాపన

ఎనిమిది జాడీల్లోనూ గుప్పెడు గుప్పెడు కారం, ఉప్పూ ఆవపిండీ వేసి ఒక్కో జాడీకి రెండు గరిటెలు నూనెపోసి మూత పెట్టి కృష్ణా అంటూ లేచారు మా అత్తిగారు.

"ఆవకాయ పెట్టడం అయిపోయిందా?" అన్నాను.

"అవా ఒక వారంరోజులు ఆ జాడీలవి పు చ్చిపోకుండా వుంటే సరి" అన్నది మా అత్తిగారు చేయి కడుక్కుంటూ.

ఆవకాయ వేయడం యింత సులభమని తెలిస్తే నేనే వేసివుండేదాన్నే అనుకున్నా మనసులో.

* * *

ఫలం

వారం రోజులతర్వాత మాయింట్లో మా అత్తిగారు ఆవకాయ వేశారు కాబట్టి భోజనానికి రావాల్సింది అంటూ మా చెల్లెళ్ళకూ, తెలిసిన వాళ్ళకూ కబురు పంపాను—ఆవకాయకోసం ముఖం వాచిన మా చెల్లెళ్లూ, మరుదులూ, అందరూ పిల్లాజెల్లాతో సహా వచ్చేశారు.

అంతా భోజనానికి కూర్చున్నారు. మా అత్తిగారు వంటింట్లో వాడావిడి పడుతున్నారు...ఆవకాయకోసం నేను వెళ్ళేసరికి—ఏముంది? మూతలుతీసి చూస్తే ఆవకాయ లేదు—మామిడిపండ్ల ముక్కలున్నాయి బూజుపట్టి. (మా అత్తిగారి ముఖాన కత్తి వాటుకు నెత్తురుచుక్క లేదు...) ★

దగాపడిన తమ్ముడు

(27 వ పేజీ తరువాయి)

పుల్లయ్యకు కొడుకు తప్పించి యీ లోకంలో, మరి దేనిమీదా లేదు. నీలివేసిన దేదో తినటం, ఏదో పొలంపని వుంటే చూసుకోవటం. మల్లుకి రెందున్నర కళ్ళ వయస్సు. ఇప్పుడు తండ్రి వెంట పొలానికి ఎక్కడకుపడితే అక్కడకు వెళ్తున్నాడు. తల్లి అవసరమే తనకు లేదు. తిండి కూడా తండ్రితో కలియబడి తింటున్నాడు. పండిన పెసలు బుగతికియ్యగా విత్తనాలకు ఇంటి అవసరాలకు ఉంచగా, మిగిలినది అమ్మేశాడు.

ఒకనాడు చీకటిపడింది. వంట అయిపోయాక ముసలమ్మ తిన్నది. వీథిలో అరుగు మీద ముసలమ్మ, మనుమరాలు కూర్చున్నారు. పుల్లయ్యకొడుకుతోసహా వీథిలోకి వెళాడు. ఆ సమయంలో యేదో గొణుక్కుంటూ ఘీంకరించుకుంటూ, నడుస్తూనే శివాలు వేస్తున్నట్లుంది దాసుడు. అసలు ఆకలితో దహించుకు పోతున్నాడు. దీపం వెలిగించటానికి నడుస్తున్నాడే కాని తూలిపోతున్నాడు. ఆ వైఖరి చూస్తే తాగినవాడనో, పిచ్చివాడనో, అనుకోవచ్చు. పుల్లయ్య ఇంటివైపు చూడగానే ప్రాణం వచ్చినట్లయింది. "నాయనా! పుల్లిగా..." అంటూ అంగట చతికిలపడ్డాడు.

నీలి "యీదిలోకి రొల్లాడయ్యా" అని జబాబిచ్చింది. ముసలితనం బాగా మీదపడినట్లుంది. మాటలు పెగలకుండా వున్నయ్. కాని అలా చూస్తూ తడబడుతూనే "అత్తల్లికి, ...కోపం వచ్చినాదంటే...భూ...చక్రం ...భుగ...భుగలాడి...పోతాది... ఎంతకని ...యీలందరినీ సెమించమని... పొలుదా పట్టుకోవటం...దీపం రొలిగించి..."

ఆయాసంతో మరి మాటాడలేకపోయాడు. కొద్దినిమిషాల్లో ఆకలి జయించింది. ఒళ్లంతా ఆవరించిన ఆ దావాగ్ని దాసుడ్ని మూర్ఛపుచ్చడానికి ప్రయత్నిస్తోంది. కానీ, దాసుడు చావుబతుకుల్లో కొట్లాడుకొంటూనే. "తల్లీ! అంతా మాయ... సాత్త పిలుస్తోంది...తల్లీ!..."...

నీలి చప్పున గదిలోంచి బుడ్డీ తెచ్చి దాసుడ్ని చూసింది. ప్రాణం అక్కడే ఒదిలేస్తున్నాడేమోనన్న భయంవేసింది. కళ్లు మూస్తున్న దాసుడు చెయ్యి సైగచేశాడు. నీలి వంటయింటికి పరిగెత్తి గిన్నెడు అన్నం తెచ్చి, చప్పున కలిపి, గబగబ దాసుడినోటిలో కుక్కింది. జఠరాగ్నికి దహించడానికి ఆహారం దొరకగానే దాసుడు కళ్లువిప్పాడు. కళ్లంట నీరు బొట బొట కారటం మొదలెట్టింది. యెడమచేతితో కంటినీరు తుడుస్తూ, కుడిచేత అన్నం కుడుపుతూ, ఆవిగ్రహం వేపు చూస్తుంటే, యెక్కడలేని జాలీ దుఃఖం పెనవేసుకొచ్చింది. కళ్లలో తిరిగే కన్నీరు కార్చకండా చీరకొంగుతో ఒత్తుకుంది.

దాసుడు మంచినీరు చివరకు త్రాగి, అలా గోడకు చారబడి అలసట తీర్చుకున్నాడు. ఎంతసేపటివరకో మౌనం మింగివేసింది. చివరకు లేస్తూ నడవబోయి ఆగాడు! అభిమానం అంతా కూడి కళ్లల్లో, నీరయ్యింది. "అమ్మా! నీలమ్మ తల్లీ! ఈ దాసుడికి యెన్నాళ్ళకి కనిపించావు తల్లీ!" అని అనుకుంటూ మెల్లి మెల్లిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు."

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజీరు 1-1-0

ఏ. వి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) వెల్లూరుజిల్లా.